


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




సోమవారం 24 ఆగష్టు 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 3

# సమాజ సేవకులు మహంకాళి ప్రణీత్ పుట్టిన రోజు వేడుకలు












-నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

భానుపురి/ సూర్యాపేట టౌన్

సమాజ సేవకులు సూర్యాపేట శ్రీ వాసవి సేవాసమితి జిల్లా ఉపాధ్యక్షులు మహంకాళి ప్రణీత్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం జిల్లా కేంద్రంలోనీ సేవాసమితి కార్యాలయం లో సమితి సభ్యులు, కుటుంబ సభ్యులు, మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం సేవాసమితి లో సభ్యులుగా చేరిన వారికి గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భముగా సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ. మహంకాళి ప్రణీత్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులుగా, ఆర్య వైశ్య సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా ఉంటూనే నిరుపేదలు, బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. తమ సమితి ఎల్లప్పుడూ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకుఅండగా నిలుస్తుందని,వారిసంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. వివిధ సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. సభ్యుల సహకారంతో సమాజాభివృద్ధి దిశగా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవాసవిసేవాసమితి గౌరవ సలహాదారులు గోపారపురాజు, ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్ రాచకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి బజ్జూరి శ్రీనువాసు సభ్యులు శ్రీరంగం రాము, పోలా లక్ష్మీ నారాయణ, బుక్కరమేష్,తాటిశెట్టిహనుమంత్,మహంకాళి సోమయ్య, తల్లాడ కృష్ణమూర్తి, దేవరశెట్టి దుర్గా ప్రసాద్, చందా రాజశేఖర్, శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు, ఆర్య వైశ్య రాష్ట్ర నాయకులు దేవరశెట్టి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు..

# ప్రతిభావంతుల ప్రోత్సాహమే సమాజాభివృద్ధికి పునాది

భానుపురి /సూర్యాపేట టౌన్




ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్స హించడం ద్వారా సమాజాభివృద్ధికి బాటలు వేయవచ్చని తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలి భవన్ లో పద్మశాలి సేవా సమాజ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... విద్య మాత్రమే సమాజాన్ని మార్చగల శక్తి అని పేర్కొన్న ఆయన, సంక్షేమ పథకాల కంటే విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 12 శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రజలు కష్టపడి, స్వశక్తితో అభివృద్ధి చెందే దిశగా ప్రభుత్వ విధానాలు ఉండాలని సూచించారు. పద్మశాలిలు రాజ కీయాల్లోకి మరింతగా రావాలని, అందుకు అన్ని రాజ కీయ పార్టీలు తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. తాను పద్మశాలి కావడం వల్లే తెలుగు అకాడమీ చైర్మన్‌గా అవకాశం లభించిందని పేర్కొం టూ, తెలుగు అకాడమీ తరపున ఇంటర్మీడియట్ తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.10 వేల నగదు పురస్కారం అంద జేస్తున్నట్లు వెల్లడించారు. తమ అకాడమీ ప్రతి సంవత్సరం దాదాపు రూ.10 కోట్ల విలువైన పుస్తకాలను ముద్రిస్తోందని తెలిపారు. సూర్యాపేటతో తనకు ఎంతో అనుబంధం ఉందని, మారోజు వీరన్న వంటి ప్రముఖులను కలిసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. సూర్యాపేట కొంతకాలంగా అభివృద్ధి లో నిర్లక్ష్యానికి గురైందని వ్యాఖ్యానించారు. తాను జీవించే కాలంలో తెలంగాణలోని 33 జిల్లాలను సంద ర్శించి అక్కడి పద్మశాలి సోదరులను కలుసుకోవాలన్న సంకల్పం ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. తాను తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్‌కు అను చరుడినని తెలిపారు. చారిత్రక నిర్మాణాలను కూల్చి వేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జనాభా పరంగా ఐదవ స్థానంలో ఉన్న పద్మశాలిలు ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలు పునిచ్చారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘాలను ఏర్పాటు చేయకుండా, సమాజ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పద్మశాలి సమాజ అభ్యు న్నతికి, తెలుగు అకాడమీ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. బీసీ అజెండా విజయ వంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పెండం చంద్రశేఖర్, విశిష్ట అతిథి ప్రొఫెసర్ రుద్ర సాయి బాబా, అధ్యక్షులు పెండం చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు యలగందుల లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి పెండం వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి చల్లమల్ల వెంకటరమణ, కోశా ధికారి పెండెం కృష్ణ కుమార్, కార్యవర్గం సభ్యులు వైద్యులు పెండం వెంకటరమణ, మానుపూరి రాములు, ముషం రవి, రావిరాల మల్లయ్య, యలగందుల రామ లింగయ్య, మానుపూరి ప్రసాద్, సన్మాన గ్రహీతలు కందలగడ్డ మల్లికార్జునరావు, కొంపల్లిఅజయ్ కుమార్, గాజుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాంచారమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల మహోత్సవం



భానుపురి/సూర్యాపేట కల్చరల్

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవం అని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో కొలువై ఉన్న శ్రీ ఎరుకల నాంచారమ్మ బోనాల ఉత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పండుగలకు ఎంతో ప్రాధాన్యం ఉందని అన్నారు. నాంచారమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సుఖ సంతోషాలు అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని తల్లిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుని కోళ్లను యాటలను బలిచ్చారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు, కౌన్సిలర్ కుంభం రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాధి, 24 వ వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్, ఏడవ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్, ధైద కృష్ణ, ఈద ప్రవీణ్, రాచూరి శ్రీను, మొగిలి రాములు, మొగిలి లింగయ్య, నల్గొండ వెంకన్న, మొగిలి దశరథ, చర్లపల్లి వెంకన్న, వెలుగు రాములు, మొగిలి యాదగిరి, మొగిలి ఉప్పలయ్య, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ కొరకు రిలే నిరాహార దీక్షలో అడ్తి అసోసియేషన్







భానుపురి /సూర్యాపేట టౌన్

జాతీయ రహదారి 65 కు సమాంతరంగా రైల్వే లైను, రైల్వే కారిడార్ సాధన కోసం రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ అడ్తి అసోసియేషన్ అద్యక్షులు తూ డి విద్యాసాగర్ అన్నారు. ఆదివారం రైతు బజార్ వద్ద రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షా శిబిరంలో వారు ఒక రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట ప్రముఖ వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందాలంటే ఇక్కడికి రైల్వే లైన్ మార్గం వచ్చినట్లయితే వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి జరుగుతుందని వారు అన్నారు. పట్టణంలోని గాంధి విగ్రహం నుండి రైతుబజార్ వరకు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల రవి కుమార్ కోశాధికారి ఉప్పల నరసింహారావు, ఉపాధ్యక్షులు సోమ సోమేశ్వరరావు, గౌరవ సలహా దారులు రంగినేని వెంకటేశ్వరరావు, ఈగ వెంకటేశ్వర్లు, కందిమల్ల సత్యనారాయణ, శ్రీరంగం నరసింహారావు, గుండా సుధాకర్, ఉప్పల చంద్ర వెంకన్న, తోట బిక్షం, సిరా మహేందర్ , బజ్జూరి శ్రీనివాస్, మహంకాళి ఉపేందర్, నరేంద్రుని నర్సింగ్, తొగరి కామంచయ్య, బోనగిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ సాధన కొరకు మద్దతు ప్రకటించిన బూర మల్సూర్ గౌడ్

భానుపురి/సూర్యాపేట టౌన్




సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ మార్గం కొరకు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ వద్ద ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్ష లో పాల్గొన్న అగ్రికల్చరల్ అడ్తి అసోసియేషన్ నాయకులకు సూర్యాపేట పట్టణ బిజెపి అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కలలు కంటున్నా సూర్యాపేట ప్రాంత ప్రజలకు రైలు మార్గం వచ్చే విధంగా సూర్యాపేట పట్టణ బిజెపి పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత వల్లే సూర్యాపేట నుండి వెళ్లే రైలు మార్గం ఆలస్యం అవుతుందని తెలిపారు. తప్పనిసరిగా సూర్యాపేట నుండి రైలు మార్గం వెళ్లే విధంగా కేంద్ర మంత్రులను సంప్రదించి కృషి చేస్తామని తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమళ్ళ నరసింహ, నాయకులు తంగేళ్ల శ్రీనివాసరెడ్డి, తన్నీరు వాసుదేవ్, బైరు విజయకృష్ణ, కోడి లింగయ్య తదితరులు ఉన్నారు.

## మహా పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

**-స్వామి వారికి 108 కలశములతో అభిషేకం**

భానుపురి /సూర్యాపేట కల్చరల్



జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న పవిత్ర ఉత్సవములు ఆదివారం తో ముగిసాయి ముందుగా యాగశాలలో మహా పూర్ణా హుతి నిర్వహించిన అర్చకులు స్వామి వారికి 108 కలశములతో తిరుమంజన స్నపనం అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాలచార్యులు పవిత్రోత్సవముల వైభవాన్ని భక్తులకు తెలియజేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించి తదియారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి లక్ష్మణరావు అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవిత్రోత్సవాలు నిర్వహించిన యజ్ఞాచార్యులు హరిచరణ్ ఆచార్యులను కార్యనిర్వహణాధికారి అభివృద్ధి కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆండాళ్ గోష్టి భక్తబృందం భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

భానుపురి /సూర్యాపేట టౌన్



కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న సిపిఎస్ ఉద్యోగుల చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉద్యోగులతో కలిసి బయలుదేరిన సందర్భంగా వారు మాట్లాడారు. సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు భవిష్యత్‌లో ఆర్థిక భద్రతపై ఆందోళన నెలకొందన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్, సతీష్ మౌనిష్ వర్మ, వంశీ, సతీష్, జోష్ణ, పుష్పలత, శైలజ, సరిత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాల పండుగకు రండి



భానుపురి/సూర్యాపేట టౌన్

ఈనెల 30న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో నిర్వహించనున్న శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగకు హాజరుకావాలని ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కోరారు. ఆదివారం వైట్ హౌస్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు.

## టంగుటూరి ప్రకాశం పంతులు 155 జయంతి వేడుకలు



భానుపురి /హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 155 వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు హనుమంతరావు, ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞ శర్మ మాజీ ప్రభుత్వ చీఫ్ రుద్రరాజు పద్మరాజు సుప్రీంకోర్టు న్యాయవాది నీరెళ్ళ మాల్యాద్రి టంగుటూరి ప్రకాశం పంతులు వారసులు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చల్లా ప్రకాష్ సినీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహంలోకి అడుగుపెట్టిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి





భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి నూతన గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గృహంలోకి అడుగు పెట్టడం ఆనందంగా ఉందన్నారు. తన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి స్వర్గీయ రామిరెడ్డి దామోదర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బైరు శైలేందర్, ఎల్గూరి ఇందిర వీరయ్యగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు షేక్ అబ్దుల్ కరీం, కేశవులు, మాజీ ఎంపీటీసీ ఎల్గురి వెంకటేశం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్, కెక్కిరేణి శ్రీనివాస్, వెన్న ఉపేందర్, రాపర్తి నాగరాజు, మైనార్టీ టౌన్ అధ్యక్షులు గౌస్, ఎస్.ఎస్. సాజిద్, రహీం, కిరణ్, నర్సింగు కిరణ్, పిల్లల నాగరాజు, సాత్విక్, మాజీ సర్పంచ్ రామసాని రమేష్, బొల్లం వెంకన్న, నూకల మనోజ్, షేక్ గౌస్, బాషా, సోహెల్, రావుల రమేష్, నజీర్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైరు నాగరాజు, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల బిక్షం రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, గార్లపాటి వెంకట్ రెడ్డి, సైదులు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోహెన్స్ కెమికల్ కంపెనీని ఈ ప్రాంతం నుంచి తరలించాలి

భానుపురి/సూర్యాపేట టౌన్




సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కోహెన్స్ కెమికల్ కంపెనీని తక్షణమే దూరప్రాంతాలకు తరలించాలని కాలుష్య ప్రభావిత ప్రాంతాల జేఏసీ డిమాండ్ చేసింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్వీకే గ్రాండ్ హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కోహన్ కంపెనీ నాలుగు దశాబ్దాల క్రితం జనవాసాలు లేని ప్రదేశంలో ఏర్పాటు చేశారు. పట్టణం దినదినాభివృద్ధి చెందుతూ ఉంది కాబట్టి ఇక్కడి ప్రాంతవాసులకు నేల, నీరు ,గాలి విషతుల్యం అవుతూ ప్రజల జీవితాలను సర్వనాశనం చేస్తుందని వారు అన్నారు. పక్కనున్న తండాలలో అనేక రకాల జబ్బులతో మనుషులు మరణిస్తున్నారని ఇదే విషయంపై కంపెనీ మూసివేయాలని అనేకసార్లు పోరాటం చేసిన కంపెనీ యాజమాన్యం కొంతమంది వ్యక్తులను ఆమ్యామ్యాలను ఆశ చూపుతూ ఉద్యమాన్ని నీరుగారుస్తూ వచ్చారని అన్నారు. కంపెనీ తీసేంతవరకు ఉద్యమం చేస్తామని అన్ని రకాలుగా లీగల్ ఒపీనియన్ తీసుకుంటూ ముందుకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్, మేరామా తల్లి పూజ

భానుపురి /సూర్యాపేట టౌన్



లంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, మేరామా తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లూనావత్ పాండు నాయక్, ధరావత్ వీరన్న నాయక్ లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బంజారా భవన్ లో వారు మాట్లాడుతూ లంబాడీలను ఐక్యం చేసి సమాజంలో ఉన్నతంగా జీవించాలని చైతన్యం చేసిన మహనీయులు సేవాలాల్ మహారాజని గుర్తు చేశారు. అనాదిగా వస్తున్న లంబాడీల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలను నేటి తరానికి అందించి ముందుకు కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు. అంతకుముందు సేవాలాల్ మహారాజ్ కు భోగ్ బండార్ తో పాటు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మేరామా తల్లి గొర్రెపోతులను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గాయం పిచ్చమ్మకు నివాళులర్పించిన కొప్పుల వేణారెడ్డి

భానుపురి /పెన్ పహాడ్



పెన్ పహాడ్ మండలంలోని ధర్మాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాయం కరుణాకర్ రెడ్డి గారి తల్లి గాయం పిచ్చమ్మ ఇటీవల వయోభారంతో మృతి చెందడంతో ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లికొండ మనోహర్, చెవుగాని సతీష్, కుంభం శ్రీను, చెవుగాని అంజయ్య, పందిరి సైదిరెడ్డి, లెనిన్, తాడూరి లింగయ్య, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, బాలెంల మాజీ సర్పంచ్ రామసాని రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్, రాపర్తి నాగరాజు, వెన్న ఉపేందర్, షేక్ రహీం, నర్సింగ్ కిరణ్, షేక్ గౌస్ పాషా, షేక్ సోహెల్, రాయల సైదులు, నూకల మనోజ్, కొండూరు మహేష్ తదితరులు ఉన్నారు.

# నిజామాబాద్ ప్రజలకు మంత్రి పొంగులేటి క్షమాపణ చెప్పాలి

**-మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల**

భానుపురి/హైదరాబాద్



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిజామాబాద్‌లో 396 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లుగా చెప్పారు. నిజామాబాద్ అర్బన్ ప్రజలను ఆయన మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల అన్నారు. ఆదివార తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. నిజామాబాద్ అర్బన్‌లో ఇచ్చిన 1500 ఇందిరమ్మ ఇళ్లలో 300 ఇళ్లు మాత్రమే కట్టారు. ఆడిటోరియంలో లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చి పొంగులేటి చేతులు దులుపుకున్నారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డిని పక్కన కూర్చోబెట్టుకుని కేసీఆర్ ఇళ్లు కట్ట లేదని చెప్పడం విడ్డూరంగా ఉందనినారు. బాన్సువాడలో 11,000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేసీఆర్ హయాంలో కట్టారని గుర్తు చేశారు. నిజామాబాద్‌లో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు బయటపడింది. చివరలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధర్నా పేరుతో 50 మందితో హడావుడి చేశారన్నారు. బీఆర్ఎస్ వాళ్లను మాత్రం హౌస్ అరెస్టులు చేస్తున్నారని విమ ర్శించారు. 22 ఎ విషయంలో రాష్ట్రం మొత్తం రగిలి పోతుంది. స్వయంగా సీఎం ఇళ్లు 22 ఎ లో పడింది. 22 ఎ డబ్బులు వసూలు చేసే మిషన్ గా మారిందని మండిపడ్డారు. సీఎంకు, మంత్రుల మధ్య సఖ్యత లేదు. మంత్రులకు ,ఎమ్మెల్యేలకు సఖ్యత లేదని పేర్కొన్నారు. కొండా సురేఖ కుమార్తె సీఎంపై అవినీతి ఆరోపణలు చేశారు. మంత్రులు కమీషన్ల పేరుతో దండుకుంటున్న విషయం అందరికి తెలు సన్నారు. కాంగ్రెస్, బీజేపీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఉందని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. నిజామాబాద్ ప్రజలకు మంత్రి పొంగులేటి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# రిజర్వేషన్ల జోలికి వస్తే బీసీ ఎస్సీ ఎస్టీల, తడాఖా చూపిస్తాం

భానుపురి/సూర్యాపేట టౌన్



రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు మోడీ షాద్వయం కొత్త నాటకం మొదలుపెట్టారని రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా ధర్నాలు ర్యాలీలు నిర్వహించేందుకు కుట్రలు చేస్తున్నారని రిజర్వేషన్ల జోలికి వస్తే బీసీ ఎస్సీ ఎస్టీల తడాఖా చూపిస్తామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు హెచ్చరించారు. ఆదివారం సూర్యాపేటలోని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయం లో బీసీ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వారాహి టూర్స్ & ట్రావెల్స్ ను ప్రారంభించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి

భానుపురి /సూర్యాపేట టౌన్




పట్టణంలోని విటి రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి టూర్స్ అండ్ ట్రావెల్స్ ను ప్రారంభించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు నాగుల వాసు, షేక్ జహీర్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకన్న, నరేందర్ నాయుడు, పడిదల రవి, చెంచల నిఖిల్, జావేద్, వారాహి టూర్స్ అండ్ ట్రావెల్స్ ర్వహకులు జలగం జ్యోతి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# బుసిరెడ్డి ఫౌండేషన్ పాండన్న

## అనారోగ్య బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

భానుపురి /నాగార్జునసాగర్ టౌన్ :



నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ 5వ,వార్డుకు చెందిన పగిడిమర్రి శ్రీను ఇటీవల బ్రెయిన్ ట్యూమర్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ఆయనను పరామర్శించారు. ఆదివారం శ్రీను కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం శ్రీను కుటుంబ సభ్యురాలు పగిడిమర్రి నాగమ్మను పరామర్శించి, "నేనున్నాను.. మీకు అండగా ఉంటాను" అంటూ భరోసా కల్పించారు. కుటుంబానికి అవసరమైన సమయంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పాండన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ హిరేకర్ రమేష్ జీ, 9వ వార్డు బీఆర్ఎస్ కంటెస్టెడ్ కౌన్సిలర్ బత్తుల శేఖర్, నెల్లికల్ మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, చింతలపాలెం మాజీ వైస్ సర్పంచ్ బైరు సైదారావు, అలుపూరి శ్రీను, జనార్ధన్, శ్రీనివాస్, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కర్నాటి వినోద్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ సభ్యులు, బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన చిన్నాయి గూడెం

భానుపురి / తిప్పర్తి:



గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నాయి గూడెంలో ఆదివారం శ్రావణమాసం సందర్భంగా గ్రామంలో అన్ని కులాల ఐకమత్యంతో బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి తిప్పర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బద్దం రజిత సుధీర్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, మంచి వర్షాలు పడి రైతులు సంతోషంగా ఉండాలని, గ్రామంలోని ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ చింతకుంట్ల మధు. భైరగోని శ్రీనివాస్. మధుకర్ రెడ్డి చింతకుంట్ల రవి బత్తుల సోమరాజు ఆడెపు సైదులు సతీష్ భైరగోని నవీన్ భైరగోని సైదులు బచ్చయ్య గ్రామ పెద్దలు మహిళలు యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు ఎత్తి అమ్మవారికి సమర్పించారు.

# నాగార్జున సాగర్ బుద్ధవనంలో విదేశీ బౌద్ధ భిక్షువులు







భానుపురి /నాగార్జునసాగర్ టౌన్ :

తెలంగాణలోని ప్రముఖ బౌద్ధ పర్యాటక క్షేత్రమైన నాగార్జునసాగర్ లోని బుద్ధవనం అంతర్జాతీయ బౌద్ధ భిక్షువులను ఆకర్షిస్తోంది. థాయిలాండ్, కంబోడియా, భారత్‌కు చెందిన బౌద్ధ భిక్షువులు వర్షావాస కార్యక్రమాన్ని నిర్వహించేందుకు బుద్ధవనాన్ని ఎంచుకున్నారు. బుద్ధవనంలో ఈ తరహా వర్షావాస కార్యక్రమం నిర్వహించడం ఇదే తొలిసారి అని నిర్వాహకులు తెలిపారు. బౌద్ధ సంప్రదాయాల ప్రకారం వర్షాకాలంలో భిక్షువులు ఒకేచోట మూడు నెలల పాటు నివసిస్తూ ధ్యానం, ఆత్మపరిశీలన, ధర్మ సాధన చేస్తారు. వర్షాకాలంలో సూక్ష్మజీవులకు, వ్యవసాయ పనులకు హాని కలగకుండా కాలినడకన ప్రయాణాన్ని నివారించాలనే అహింసా దృక్పథంతో బుద్ధుడు వర్షావాస సంప్రదాయాన్ని ప్రవేశపెట్టినట్లు బౌద్ధ చరిత్ర చెబుతోంది. ఈ సందర్భంగా భిక్షువులు పిండపాత కార్యక్రమంలో భాగంగా గృహస్తుల ఇళ్లకు వెళ్లి భోజనం స్వీకరిస్తున్నారు. బౌద్ధ సంప్రదాయంలో పిండపాతం భిక్షువుల్లో వినయాన్ని పెంపొందించడంతో పాటు, గృహస్తులకు దాన ధర్మం చేసే అవకాశాన్ని కల్పించే పవిత్ర సంప్రదాయంగా భావిస్తారు.



### స్థానికుల ఆతిథ్యం

విదేశీ భిక్షువులకు నందికొండలోని హిల్ కాలనీ, పైలాన్ కాలనీతో పాటు హాలియా, పెద్దవూర మండలాల పరిసర ప్రాంతాలకు చెందిన బౌద్ధాభిమానులు కూడా స్వచ్ఛందంగా ఆహ్వానం పలుకుతూ భోజనదానం చేస్తున్నారు. స్థానికుల ఆతిథ్య స్ఫూర్తికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది.

### అధికారుల పర్యవేక్షణ

విదేశాల నుంచి వచ్చిన భిక్షువులు కావడంతో బుద్ధవనం అధికారులు, సిబ్బంది కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. భిక్షువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

# నాగిరెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి భరోసా

**-ఫార్మా కంపెనీ నుంచి రూ. 2.9 కోట్ల పరిహారానికి కృషి**

భానుపురి / నల్గొండ:



యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దోతీగూడెం హేజీ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిన ఘటనలో దుర్మరణం చెందిన చెన్ను నాగిరెడ్డి కుటుంబానికి భరోసాగా ఉంటా మని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. నాగిరెడ్డి మృతి చెందిన విషయమై సమాచారం అందుకున్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఆదివారం పెద్దవూర మండలం చిన్న గూడెం గ్రామానికి చేరుకున్నారు. నాగిరెడ్డి పార్థివ దేహానికి నివాళు లర్పించి బాధిత కుటుంబాన్ని పరామ ర్శించారు. ఫార్మా కంపెనీ యాజమాన్యంతో పాటు... ప్రభుత్వ ఆఫీసర్లతో చర్చలు జరిపిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఫార్మా కంపెనీ రూ. 2.9 కోట్ల పరిహారం ఇచ్చేలా కృషి చేశారు. ఫార్మా కంపెనీలో చోటు చేసుకున్న ప్రమాదంలో చిన్న వయసులోనే నాగిరెడ్డి మృతి చెందడం బాధా కరమన్నారు. తనతో పాటు స్థానిక నేతలు బాధిత కుటుంబానికి నిరంతరం అందుబాటులో ఉండి అండగా ఉంటామని చెప్పారు. ఎమ్మెల్యే వెంట హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, పెద్దవూర మాజీ ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, పెద్దగూడెం సర్పంచ్ పాశం రమణమ్మ కోటిరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లోజు శ్రీనివాస చారి తదితరులున్నారు.